అవుతుందా? నలువైపుల చూడటానికి ఖాళీ ఉందా? చర్చ్‌లైట్‌గా అయ్యారా? లైట్‌హౌస్‌గా అయ్యారా? ఈ విధమైన విశ్వకళ్యాణకారులు, త్రికాలదర్శి, త్రినేత్రి, మాస్టర్ జ్ఞానస్వరూపులు, మాస్టర్ విశ్వ రచయితలు, విశ్వం యొక్క నలువైపుల పరిక్రమణ చేయండి. దృష్టి వేయండి. రోజు విశ్వం మొత్తం తిరగండి అప్పుడే స్వదర్శనచక్రధారులు అంటారు. వెనువెంట చక్రవర్తులు అంటారు. కేవలం స్వదర్శన చక్రధారులేనా లేక చక్రవర్తులు కూడానా! రెండూ కదా!

ఈవిధంగా మాస్టర్ జ్ఞానస్వరూపులకు, విశ్వపరిక్రమణ చేసేవారికి, చక్రవర్తి స్వరాజ్యాధికారులకు, సదా సర్వాత్మల పట్ల దయాహృదయులుగా అయ్యి కళ్యాణం యొక్క భావన ఉంచుకునే వారికి, బాబా సమానమైన శ్రేష్ఠాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ఈ సహజమార్గంలో శ్రమకి కారణం మరియు నివారణ ....... 17-3-81

ఈరోజు డబల్‌విదేశీ పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. డబల్ విదేశీయులు డబల్ భాగ్యశాలి ఆత్మలు ఎందువలన? 1. బాప్‌దాదాను తెలుసుకున్నారు మరియు వారసత్వానికి అధికారిగా అయ్యారు 2. చివరిలో వచ్చినా వేగంగా వెళ్ళి మొదట వచ్చే నమ్మకధారులు. చివరిలో వచ్చినవారు ఎందుకు భాగ్యశాలురు అంటే అన్నీ తయారైపోయిన తర్వాత వచ్చారు. మొట్టమొదటి పిల్లలు మననం చేసారు, శ్రమ చేసారు, వెన్న తీసారు మరియు మీరందరు వెన్న తినే సమయంలో వచ్చారు. మీకు చాలా, చాలా సహజం ఎందుకంటే మొదటి పిల్లలు మార్గాన్ని దాటుతూ అనుభవీగా అయిపోయారు మరియు మీరందరు అనుభవీల యొక్క సహయోగం ద్వారా సహజంగానే గమ్యానికి చేరుకున్నారు. కనుక డబల్ భాగ్యశాలురు కదా? డబల్ భాగ్యం అయితే డ్రామానుసారం లభించింది, ఇప్పుడు ఇక ఏమి చేయాలి?

ఎలా అయితే మహారథి నిమిత్త ఆత్మలు అనుభవాల ద్వారా మీ అందరికీ సేవ చేస్తారో అదేవిధంగా మీరందరు కూడా అనుభవాల ఆధారంగా అనేకులను అనుభవీగా చేయాలి. అనుభవం వినిపించటం అన్నింటికంటే సహజమైనది. జ్ఞానం యొక్క పాయింట్స్ ఏవైతే ఉన్నాయో అవి కేవలం పాయింట్స్‌గా కాదు కానీ ప్రతి పాయింట్ యొక్క అనుభవీగా అవ్వాలి. ప్రతి పాయింట్ యొక్క అనుభవం వినిపించడం ఎంత సహజం? ఇంత సహజంగా అనుభవం చేసుకుంటున్నారా లేదా కష్టం అనిపిస్తుందా? 1. అనుభవం ఆధారంగా సహజం అనిపిస్తుంది. 2. ఆది నుండి అంతిమం యొక్క జ్ఞానం బాప్‌దాదా ఒక కథ రూపంలో వినిపిస్తారు. కనుక కథ వినిపించడం మరియు వినటం చాలా సహజంగా అనిపిస్తుంది. 3. బాబా ఇప్పుడు మీకు ఏదైతే వినిపిస్తున్నారో అవి సర్వాత్మలు మొదటిసారి వినలేదు కానీ అనేకసార్లు విన్నారు దానిని మరలా రిపీట్ చేస్తున్నారు. ఏవిషయం అయినా రిపీట్ చేయడంలో, వినడంలో, వినిపించడంలో చాలా సహజంగా ఉంటుంది. క్రొత్త విషయం కష్టం అనిపిస్తుంది, కానీ అనేకసార్లు విన్న విషయం వినిపించడంలో చాలా సహజంగా ఉంటుంది. స్మృతిలో చూడండి - ఎంత సమీపమైన, ప్రియమైన స్మృతి. సమీప


Created by Universal Document Converter

సంబంధీకులను స్మృతి చేయటం కష్టం అనిపించదు. అవసరం లేనప్పటికీ స్మృతి వస్తూ ఉంటారు. అలాగే ప్రాప్తిని చూడండి - ప్రాప్తి ఆధారంగా స్మృతి చేయటం కూడా చాలా సహజం. జ్ఞానం కూడా చాలా సహజం మరియు స్మృతి కూడా చాలా సహజం. అతి గారాభ పిల్లలైన మీ కోసం ఇప్పుడు జ్ఞాన -యోగాలు ఇంకా సహజం అయిపోయాయి - జ్ఞానం 7 రోజులలో పూర్తి అయిపోతుంది మరియు యోగశిబిరం 3 రోజులలో పూర్తి అయిపోతుంది అంటే సహజమే కదా! కనుక సాగరాన్ని బిందెలోకి ఇమిడ్చేసారు. సాగరాన్ని ఎత్తటం కష్టం కానీ బిందెను ఎత్తడం కష్టం కాదు. మీకైతే సాగరాన్ని బిందెలో ఇమిడ్చి కేవలం బిందె ఇచ్చారు అంతే. రెండు మాటలలో జ్ఞానం మరియు యోగం రెండు వచ్చేస్తాయి. మీరు మరియు బాబా, కనుక యోగం కూడా వచ్చింది మరియు జ్ఞానం కూడా వచ్చింది. రెండు మాటలు ధారణ చేయటం ఎంత సహజం! అందువలనే మీ యొక్క బిరుదు - సహజరాజయోగి, ఏవిధమైన పేరు ఉందో ఆవిధమైన అనుభవం చేసుకుంటున్నారా? లేక దీనికంటే ఇక ఏదైనా సహజంగా ఉంటుందా? కష్టంగా ఎందుకు అనిపిస్తుంది అంటే దానికి కారణం మీ యొక్క బలహీనతయే. ఏదొక పాతసంస్కారం సహజమార్గంలో బంధనగా అయ్యి విఘ్నం వేస్తుంది మరియు శక్తి లేని కారణంగా రాడుని తొలగించాలి అని ప్రయత్నం చేస్తున్నారు అలా తొలగిస్తూ - తొలగిస్తూ ఇంకా బలహీనం అయిపోతున్నారు. కానీ సహజమైన పద్ధతి ఏమిటి? రాడుని తొలగించడం కాదు దానిని దాటేసి ముందుకు వెళ్ళిపోవాలి. ఇది ఎందుకు జరిగింది? ఇలా జరగకూడదు? చివరికి ఇది ఎంతవరకు ఉంటుంది? ఇది చాలా కష్టం ఇలా ఎందుకు? ఇలా వ్యర్ధసంకల్పాల యొక్క రాళ్ళను తొలగించాలి. ఒకే మాట స్మృతిలో ఉండాలి - డ్రామా. ఈ ఒక్క మాట స్మృతి వస్తే హైజంప్ చేయగలరు. దానిలో అయితే కొన్ని రోజులు, నెలలు పడుతుంది కానీ దీనిలో ఒక సెకను పడుతుంది. కనుక ఇది మీ యొక్క బలహీనత కానీ జ్ఞానానిది కాదు.

రెండవ బలహీనత - సమయానికి ఆ పాయింట్ టచ్ అవ్వటంలేదు. పాయింట్స్ బుద్ధిలో లేదా డైరీలలో చాలా ఉంటాయి. కానీ సమయం అనే డైరీలో ఆ సమయంలో ఆ పాయింట్ కనిపించట్లేదు. దీనికొరకు జ్ఞానం యొక్క ముఖ్య పాయింట్స్ రోజు రివైజ్ చేసుకుంటూ ఉండండి. అనుభవంలోకి తీసుకువస్తూ ఉండండి, పరిశీలన చేసుకుంటూ ఉండండి మరియు మిమ్మల్ని మీరు పరిశీలన చేసుకుంటూ పరివర్తన చేసుకోండి. అప్పుడు ఇక సమయం వ్యర్థం అవ్వదు మరియు కొద్ది సమయంలోనే చాలా అనుభవాలు చేసుకుంటారు. సదా మిమ్మల్ని మీరు మాస్టర్ సర్వశక్తివాన్‌గా అనుభవం చేసుకుంటారు అర్ధమైందా! ఎప్పుడు కూడా వ్యర్ధసంకల్పాలు అనే సుత్తితో సమస్యలనే పర్వతాలను పగులగొట్టకండి. చక్రవర్తులుగా అవ్వండి, నిశ్చింతా చక్రవర్తులుగా అవ్వండి. ఇక సమస్య అనే మాటే ఉండదు. సమస్య యొక్క పరిష్కారంలో సమయం వ్యర్థం అవ్వదు. ఈ పాత సంస్కారమే మీకు దాసీగా అయిపోతుంది, యుద్ధం చేయదు. కనుక చక్రవర్తిగా అవ్వండి - సింహాసనాధికారి అవ్వండి - కిరీటధారి అవ్వండి - తిలకధారి అవ్వండి.

ప్రశ్న - బాప్‌దాదా ప్రతి స్థానం యొక్క ఫలితం దేని ఆధారంగా చూస్తారు?

జవాబు - ఆ స్థానం యొక్క వాయుమండలం లేదా పరిస్థితి ఏవిధంగా ఉంది? దీని ఆధారంగా బాప్‌దాదా ఫలితం చూస్తారు. ఒకవేళ ఎండిపోయిన భూమి నుండి లేదా ఎడారి భూమి నుండి రెండు పువ్వులు వచ్చినా కానీ 100 పూలకంటే ఎక్కువ. బాబా రెండు అని చూడటం లేదు, రెండు కూడా 100 పూలతో సమానంగా చూస్తున్నారు. అంటే ఎంత చిన్న సెంటర్ అయినా, చిన్నదిగా


Created by Universal Document Converter

భావించకూడదు. అక్కడక్కడ క్వాలిటీ (లక్షణాలు కల ఆత్మలు) ఉంటుంది - అక్కడక్కడ క్వాంటిటీ (సంఖ్యలో ఎక్కువ ఆత్మలు) ఉంటుంది. పిల్లలైన మీరు ఎక్కడికి వెళ్ళినా అక్కడ సఫలత మీ యొక్క జన్మసిద్ధ అధికారం.

ప్రశ్న- ఏ రెండు స్వరూపాలతో సేవ చేయటం ద్వారా సేవ వృద్ధి అవుతూ ఉంటుంది?

**జవాబు - రూపం మరియు గుణం రెండు స్వరూపాలతో సేవ చేయండి. దృష్టి ద్వారా మరియు వాచా ద్వారా కూడా సేవ చేయండి. ఒకే సమయంలో రెండు రూపాల ద్వారా సేవ చేయటం ద్వారా డబల్ ఫలితం వస్తుంది.**

## కష్టాన్ని సహజంగా చేసుకునే యుక్తి-సదా బాబాని చూడండి.....18-3-81

ఈరోజు విశేషంగా లండన్ నివాసీయులను కలుసుకునేటందుకు బాప్‌దాదా వచ్చారు. కలయిక యొక్క అర్ధం - బాబా సమానంగా అవ్వటం. ఎప్పుడైతే బాబాని కలుసుకున్నారో బాప్‌దాదా ఏమి సైగ చేసారు? పిల్లలూ ...మీరందరు శ్రేష్టాత్మలు, బాబా సమానంగా సర్వగుణాలలో, సర్వప్రాప్తులలో మాస్టర్ అని. బాబా కంటే ఉన్నతమైన, బాబా యొక్క శిరోకిరీటాలు. ఇలా బాబా ద్వారా ఏదైతే మొట్టమొదటి సైగ లభించిందో దానిననుసరించి మాస్టర్ సర్వశక్తివంతులుగా, సర్వగుణ సంపన్నంగా అయ్యారా? ఎప్పుడైతే మీరు బాబా సమానంగా అవుతారో అప్పుడే భవిష్యత్తులో విశ్వరాజ్యాధికారి దేవత అవుతారు. బాబా సమానంగా ఎంతవరకు అయ్యాను అని పరిశీలన చేసుకుంటూ ఉంటున్నారా! **ఒకొక్క గుణం మరియు ఒకొక్కశక్తిని ఎదురుగా ఉంచుకుని ఎంత శాతం గుణస్వరూపంగా మరియు శక్తి స్వరూపంగా అయ్యాను అని పరిశీలించుకోండి.** ఇలా అనుసరించటం అయితే సహజమే కదా! బాప్‌దాదా మీ ఎదురుగా ఉదాహరణగా ఉన్నారు. నిరాకారి రూపంలో మరియు సాకారి రూపంలో రెండు రూపాలలో బాబాని చూస్తూ అనుసరిస్తూ వెళ్ళండి. ఎలాంటి తండ్రియో ఆవిధమైన పిల్లలు అంటే తండ్రిని ప్రత్యక్షం చేసే పిల్లలు అని మహిమ ఉంది కదా! పిల్లలు అనే సంబంధం అంటేనే తండ్రిని అనుసరించటం. కష్టమేమి లేదు కానీ కష్టంగా చేసుకుంటున్నారు. ఎందుకంటే కష్టం అయితే సదా కష్టం అనిపించాలి. కొంతమందికి సహజం అనిపిస్తుంది, కొంతమందికి కష్టం అనిపిస్తుంది. ఎందుకు? ఒక్కొక్కసారి కష్టం అనిపిస్తుంది, మరోసారి వారికే సహజం అనిపిస్తుంది, ఎందుకు? దీని ద్వారా ఏమి రుజువు అవుతుంది? నడిచేవారికి ఏదైనా బలహీనత ఉంటే కష్టం అనిపిస్తుంది.

ఇప్పటి వరకు భక్తులు బాబా యొక్క మహిమ అయితే చేస్తున్నారు వెనువెంట మహానాత్మలకు, పూజ్యాత్మలకు కూడా అదే మహిమ ఉంది. అది ఏమి మహిమ అనేది జ్ఞాపకం ఉందా? ఏదైనా కష్టమైన పని ఆత్మలకి వచ్చినప్పుడు ఎవరి దగ్గరికి వెళ్తారు? బాబా దగ్గరకా లేక దేవాత్మల దగ్గరకా? ఎవరైతే ఇతరుల యొక్క కష్టం తొలగించేవారిగా ఉంటారో వారు స్వయం


Created by Universal Document Converter